www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :01 | మంగళవారం | 01 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy,Warangal,Nalgonda,Nizamabad,Kammam

పేజీలు :06 వేల :05




# దసరా లోపు 11 వేల మందికి
# ఉపాధ్యాయ నియామక పత్రాలు అందిస్తాం




- బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో 7,857 పోస్టులను మాత్రమే భర్తీ చేసిందని విమర్శ
- కాంగ్రెస్ 30 రోజుల్లోనే 30 వేల ఉద్యోగ నియామక పత్రాలను అందించిందని వెల్లడి
- తక్కువ సమయంలో డీఎస్సీ ఫలితాలు ఇచ్చామన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్,డెస్క్ , అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : దసరా లోపు కొత్త ఉపాధ్యాయ నియామక పత్రాలు అందిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో ఈరోజు ఆయన డీఎస్సీ ఫలితాలను విడుదల చేశారు. 11,062 పోస్టుల భర్తీకి జులై 18 నుంచి ఆగస్ట్ 5వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించారు. ఫలితాలు విడుదల చేసిన తర్వాత సీఎం మాట్లాడుతూ... దసరా నాటికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేస్తామన్నారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక ఉత్తర్వులు అందిస్తామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లకు ఒకసారి మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందని ముఖ్యమంత్రి విమర్శించారు. గత పదేళ్ల కాలంలో 7,857 పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు. నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకు రావాలనే ఆలోచన గత ప్రభుత్వానికి లేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామక ప్రక్రియను ప్రారంభించామన్నారు.తమ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. తక్కువ సమయంలోని డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని, పరీక్షల నిర్వహణ నుంచి నియామకాల వరకు... 65 రోజుల్లో 11 వేలకు పైగా పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పేదలకు కూడా విద్యను అందుబాటులోకి తీసుకురావాలనేది తమ ప్రభుత్వం ధ్యేయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని వెల్లడించారు. త్వరలో గ్రూప్ 1 పరీక్షల ఫలితాలను విడుదల చేస్తామన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే లక్ష్యంలో భాగంగా మొదటి ఏడాదే 60,000 ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ పరీక్ష నిర్వహించగా 2.45 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. దరఖాస్తుదారుల్లో 87.61 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు (6,508 పోస్టులు) గరిష్ఠంగా 88,000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 2,629 మంది స్కూల్ అసిస్టెంట్లు, 727 మంది భాషా పండితులు, 182 మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, 220 మంది స్కూల్ అసిస్టెంట్లు, 796 మంది సెకండరీ గ్రేడ్ టీచర్ నియామకాల కోసం పరీక్ష నిర్వహించారు.

## జపాన్ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్,డెస్క్ , అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : వారం రోజుల అమెరికా పర్యటన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మూడు రోజుల పర్యటనకు జపాన్ చేరుకున్నారు. అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు పరిశ్రమలకు తోడ్పాటు, వివిధ పరిశ్రమల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆ దేశ ప్రముఖ కంపెనీల, పారిశ్రామికవేత్తలతో చర్చించనున్నారు.ఇక ఈ పర్యటనలో భారత రాయబారి సిబి జార్జి ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి కి జపాన్ దేశంలో గల పరిశ్రమలు, తెలంగాణలో పెట్టుబడులకు, భాగస్వామ్య పరిశ్రమలకు గల అవకాశాలపై సంక్షిప్తంగా వివరించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గౌరవార్థం భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన ఇందులో భట్టి విక్రమార్క ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.1వ తేదీ ఉదయం పెట్టుబడులతో వచ్చే కంపెనీల తో రౌండ్ టేబుల్ సమావేశం , వివిధ పారిశ్రామిక వేత్తల తో విడివిడిగా సమావేశాలు, అదే రోజు సాయంత్రం యమాంషి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ సందర్శన లో ఉప ముఖ్యమంత్రి పాల్గొంటారు. 2 వ తేదీన తోషిబా, కవాసాకి ,యాక్లహామ పరిశ్రమలను సందర్శిస్తారు. అదే రోజు రాత్రి ఒకాస చేరుకోని 3తేదీన పానాసోనిక్ హెడ్ క్వార్టర్స్ సందర్శిస్తారు.అనంతరం నాలుగో తేదీన రాష్ట్ర బృందం హైదరాబాద్ కు చేరుకోనుంది.

## మూసీ ఆక్రమణలతో అందరూ ఇబ్బందిపడుతున్నారు - మంత్రి సీతక్క

- పదేళ్లలో మూసీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు వెలిశాయన్న సీతక్క
- తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తమపై ఆరోపణలు చేస్తున్నారని మండిపాటు
- చెరువు మధ్యనే ఇళ్లు నిర్మించారన్న మంత్రి



హైదరాబాద్,డెస్క్ , అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : మూసీలో ఆక్రమణలతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గత పదేళ్ల కాలంలో మూసీ పరివాహక ప్రాంతంలో చాలా అక్రమ కట్టడాలు వెలిశాయన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ఏం చేసినా ప్రజల కోసమేనని, కానీ బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.మూసీ పరీవాహకంలో కొంతమంది ఏకంగా చెరువు మధ్యనే నిర్మాణాలు చేశారని మండిపడ్డారు. ఇక్కడ ఎక్కువగా నాయకుల భవనాలే ఉన్నాయని, కానీ వాటిని పేదలకు అద్దెకు ఇచ్చినట్లు చెప్పారు. సామాన్యులకు నష్టం కలగకుండా, ఇబ్బందికలగకుండా తాము ముందుకు సాగుతామన్నారు. ఇండ్లు కోల్పోతున్న పేదలకు స్థిర నివాసం కల్పిస్తామన్నారు.

## ఎక్కడ కూల్చివేతలు జరిగినా హైడ్రానే చేసినట్లుగా భావించొద్దు

- హైడ్రాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్య
- ఔటర్ రింగ్ రోడ్డు వరకే హైడ్రా పరిమితమని స్పష్టీకరణ
- మూసీ ప్రాజెక్టుతో హైడ్రాకు సంబంధం లేదన్న కమిషనర్



హైదరాబాద్,డెస్క్ ,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : హైడ్రా అంటే కూల్చివేతలు మాత్రమే కాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఎక్కడ కూల్చివేతలు జరిగినా హైడ్రానే చేసినట్లుగా భావించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. హైడ్రా పరిధి హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితమని స్పష్టం చేశారు. కూల్చివేతలన్నీ హైడ్రా చేసినట్లు కాదన్నారు. ఇతర రాష్ట్రాల్లోని కూల్చివేతలను కూడా హైడ్రాకు ఆపాదిస్తున్నారన్నారు. హైడ్రా పేదల నివాసాల జోలికి వెళ్లడం లేదన్నారు. చెరువులు, కుంటలు, నాలాల రక్షణే హైడ్రా కర్తవ్యమని వెల్లడించారు. వరదల్లో రోడ్లు, ఇళ్లు మునగకుండా హైడ్రా చర్యలు తీసుకుంటుందన్నారు. మూసీనదిలో ఎలాంటి కూల్చివేతలను హైడ్రా చేపట్టడం లేదన్నారు. మూసీ పరీవాహకంలోని ఇళ్లపై మార్కింగ్‌ను హైడ్రా చేయలేదని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ ఒక ప్రత్యేక ప్రాజెక్టు అని, దీంతో హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. మూసీ ప్రక్షాళనను మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చూస్తోందన్నారు.

## ముందు హైడ్రా కార్యాలయాన్ని కూల్చాలి - కేటీఆర్

నాలాపై ఉన్న హైడ్రా ఆఫీస్‌తో పాటు జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూల్చేయాలన్న కేటీఆర్

60 ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ చెరువులను ఎందుకు గుర్తించలేదని ప్రశ్న



హైదరాబాద్,డెస్క్ ,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : రేవంత్ రెడ్డి, హైడ్రా పేరుతో కూల్చాల్సిన పరిస్థితి వస్తే మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ కార్యాలయాన్ని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నాలాల మీద ఉన్న నిర్మాణాలను కూల్చాలని చెబుతున్నారని, అదే నిజమైతే హైడ్రా కమిషనర్ కూర్చున్న బుద్ధ భవన్ నాలా పైనే ఉందన్నారు. హుస్సేన్ సాగర్ పక్కనే ఉన్న ఈ భవనంలో ఎలక్షన్ కమిషనరేట్, హైడ్రా కమిషనరేట్, మహిళా కమిషనరేట్... ఇలా ఎన్నో ఉన్నాయన్నారు.ఆ తర్వాత నాలా పైన ఉన్న జీహెచ్ఎంసీ ఆఫీసును కూల్చేయాలన్నారు. అన్ని నిర్మాణాలకు అనుమతి ఇచ్చే జీహెచ్ఎంసీ భవనం కూడా నాలా పైనే ఉందన్నారు. అసలు 60 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్ చెరువులను ఎందుకు గుర్తించలేదో చెప్పాలన్నారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూల్చుతామని ముందే చెబితే ప్రజలు ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఉండేవారు కాదన్నారు.రేవంత్ రెడ్డి గారూ, నీవేదో లక్కీ డ్రాలో వచ్చినట్లుగా ప్రజలు కూడా అదే విధంగా మూసీ పరివాహక ప్రాంతంలోకి హఠాత్తుగా వచ్చారని భావించవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వారు అక్కడే దశాబ్దాలుగా ఉంటున్నారని గుర్తించాలన్నారు.తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలను అన్నింటినీ నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 300 రోజులు దాటినా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. రైతు బంధు, రైతు బీమా, తులం బంగారం, మహిళలకు రూ.2,500 సహా 420 హామీలను ఇప్పటికీ కాంగ్రెస్ నెరవేర్చలేకపోయిందన్నారు.ఇప్పుడు హైడ్రా ఎన్నో నిర్మాణాలను కూల్చివేస్తోందని, కానీ చాలా నిర్మాణాలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో దశాబ్దాలుగా ఉంటున్న 25 వేల కుటుంబాలను రోడ్డు మీద పడవేస్తానంటే ఎలా? అని మండిపడ్డారు.

## హైడ్రా చీఫ్ రంగనాథ్ పై మండిపడ్డ హైకోర్టు



హైదరాబాద్,డెస్క్ ,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : రాజకీయ నేతలను, పై అధికారులను సంతృప్తి పరిచేందుకు అత్యుత్సాహంతో పనిచేయొద్దని తెలంగాణ హైకోర్టు సోమవారం వ్యాఖ్యానించింది. హైడ్రా కూల్చివేతలకు సంబంధించి ఆ సంస్థ చీఫ్ రంగనాథ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సెలవు దినాల్లో పనిచేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, శని ఆది వారాల్లో కూల్చివేతలు చేపట్టడమేంటని నిలదీసింది. కరుడుగట్టిన నేరస్థుడిని ఉరితీసే ముందు కూడా చివరి కోరిక ఏంటని అడుగుతారని గుర్తుచేస్తూ.. ఇంటిని కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా? అంటూ ప్రశ్నించింది. ఈమేరకు హైడ్రా కూల్చివేతలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు సోమవారం ఉదయం విచారణ చేపట్టింది. హైడ్రా చీఫ్ వర్చువల్ గా, అమీన్ పూర్ తహసీల్దార్ కోర్టులో విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా చీఫ్ రంగనాథ్ కు హైకోర్టు పలు ప్రశ్నలు సంధించింది. ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ ఆదివారం సెలవుదినం.. అలాంటిది సెలవు దినాలలో మీరు ఎందుకు పనిచేస్తున్నారని రంగనాథ్ ను హైకోర్టు ప్రశ్నించింది. శని, ఆదివారాల్లో అదికూడా సూర్యాస్తమయం

మిగతా 2 లో..

# హైడ్రా చీఫ్ రంగనాథ్ పై మండిపడ్డ హైకోర్టు

మొదటిపేజీ తరువాయి చేపడుతున్నారని నిలదీసింది. గతంలో వారాంతంలో కూల్చివేతలు చేపట్టవద్దంటూ కోర్టులు తీర్పిచ్చిన విషయం తెలియదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టప్రకారం నడుచుకోకపోతే తర్వాత ఇబ్బంది పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను హెచ్చరించింది. రాజకీయ నేతలు చెప్పారనో, పై అధికారులు ఆదేశించారనో అత్యుత్సాహంతో పనిచేస్తే ఆ తర్వాత ఇబ్బంది పడతారంటూ అధికారులకు వార్నింగ్ ఇచ్చింది. ఆదివారం కూల్చివేతలు చేపట్ట వచ్చా అని హైకోర్టు ప్రశ్నించగా.. కూల్చివేతకు యంత్రాలు, సిబ్బంది కావాలని కోరడంతో సమకూర్చామని రంగనాథ్ జవాబు చెప్పారు. దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అడిగిన ప్రశ్నకు నేరుగా జవాబివ్వాలని హెచ్చరించింది. చార్మినార్ కూల్చివేతకు తహసీల్దార్ యంత్రాలు, సిబ్బంది అడిగితే ఇస్తారా? అని అడిగింది. ఆక్రమణదారులు ఇల్లు ఖాళీ చేయనంతమాత్రాన కూల్చివేతలు చేపట్టడమేంటని ప్రశ్నించింది. ఆదివారం కూల్చివేతలు చేపట్టడం హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా? అంటూ మండిపడింది. చట్ట ప్రకారం నడుచుకోకుంటే ఇంటికి వెళతారు జాగ్రత్త.. అంటూ అధికారులను హెచ్చరించింది. హైడ్రాకు ఉన్న విధుల్లో ఆక్రమణల తొలగింపు కూడా ఒకటని, కేవలం ఇదొక్కటే హైడ్రా డ్యూటీ కాదని హైకోర్టు పేర్కొంది. జీవో ప్రకారం నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే బాధ్యత కూడా హైడ్రాకు ఉందని, మరి దానిపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదేమని ప్రశ్నించింది. అమీన్ పూర్ కూల్చివేతలతో పాటు మూసీ విషయంలోనూ 20 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని హైకోర్టు పేర్కొంది. దీంతో ఇది అరుదైన కేసుగా భావించి అధికారులను విచారణకు పిలిచినట్లు తెలిపింది. నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చింది. చట్టప్రకారం రిజిస్ట్రేషన్ పూర్తిచేసి, స్థానిక సంస్థల అనుమతి తీసుకున్నాకే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని కోర్టు గుర్తుచేసింది. అయితే, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. హైడ్రా ఏర్పాటు అభినందనీయం.. కానీ దాని పనితీరుపైనే తమ అభ్యంతరమని కోర్టు పేర్కొంది. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదని, ఎఫ్ టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలను ఎలా తేలుస్తారని నిలదీసింది. అనంతరం కేసు విచారణను ఈ అక్టోబర్ 15 కు వాయిదా వేస్తూ అప్పటి వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. చేపడుతున్నారని నిలదీసింది. గతంలో వారాంతంలో కూల్చివేతలు చేపట్టవద్దంటూ కోర్టులు తీర్పిచ్చిన విషయం తెలియదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టప్రకారం నడుచుకోకపోతే తర్వాత ఇబ్బంది పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను హెచ్చరించింది. రాజకీయ నేతలు చెప్పారనో, పై అధికారులు ఆదేశించారనో అత్యుత్సాహంతో పనిచేస్తే ఆ తర్వాత ఇబ్బంది పడతారంటూ అధికారులకు వార్నింగ్ ఇచ్చింది. హైడ్రాకు ఉన్న విధుల్లో ఆక్రమణల తొలగింపు కూడా ఒకటని, కేవలం ఇదొక్కటే హైడ్రా డ్యూటీ కాదని హైకోర్టు పేర్కొంది. జీవో ప్రకారం నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే బాధ్యత కూడా హైడ్రాకు ఉందని, మరి దానిపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదేమని ప్రశ్నించింది. అమీన్ పూర్ కూల్చివేతలతో పాటు మూసీ విషయంలోనూ 20 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని హైకోర్టు పేర్కొంది. దీంతో ఇది అరుదైన కేసుగా భావించి అధికారులను విచారణకు పిలిచినట్లు తెలిపింది. నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చింది.

---

# ఫొటోను అసభ్యకరరీతిలో పోస్ట్ చేశారు - మంత్రి కొండా సురేఖ కంటతడి



హైదరాబాద్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : తమ పట్ల అసభ్యకరంగా పోస్టులు పెట్టారంటూ మంత్రి కొండా సురేఖ కంటతడి పెట్టారు. "ఓ మహిళనైన నా పట్ల చాలా అసహ్యంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. చాలా ఇబ్బందికరమైన ఫొటోలు పెట్టారు. వీళ్లకు షాదీ ముబారక్ ఎవరు ఇచ్చారు?" అంటూ పోస్ట్ పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, మంత్రి కొండా సురేఖ ఫొటోలను పెట్టి కొంతమంది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఈ పోస్ట్ అసభ్యకరరీతిలో పెట్టి, అవమానించారని సురేఖ ధ్వజమెత్తారు. ఈ పోస్టును చూశాక తాను నిన్నటి నుంచి అన్నం తినలేదని, నిద్రకూడా పోలేకపోయానన్నారు. ఈ పోస్టు పెట్టిన వారి ఇంట్లో కూడా అక్కా, చెల్లె, తల్లి ఉన్నారని, వారింట్లో ఆడపిల్లలు ఉన్నారని గుర్తించాలన్నారు. ఈ పోస్ట్ గురించి మీడియా సమావేశం నిర్వహించిన సురేఖ మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులారా, ఖబడ్దార్, అసహ్యంగా పోస్టులు పెడితే ఇక ఊరుకునేది లేదన్నారు. అధికారం పోయిందని బీఆర్ఎస్ వాళ్లు ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారని విమర్శించారు. ఈ పోస్ట్ చూసినప్పటి నుంచి తాను మానసిక ఆవేదనలో ఉన్నానన్నారు. ఓ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఓ చెల్లికి ఇచ్చినట్లు తన మెడలో చేనేత నూలు దండ వేశారని, దీనిని తప్పుగా చిత్రీకరించడం ఏమిటని నిలదీశారు. ఈ ఫొటోపై బీఆర్ఎస్ వాళ్లు ట్రోలింగ్ చేస్తున్నారన్నారు. నీ ఇంట్లో చెల్లిని ఇలాగే అంటే ఊరుకుంటారా? పశువుల కంటే హీనంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్ , ఈ ఫొటోను మీ చెల్లికి, తల్లికి చూపించు... వాళ్లు కరెక్ట్ అంటే అప్పుడు మాట్లాడు అన్నారు. ఈ ఫొటోకు సంబంధించి తాము సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇకపై సహించేది లేదన్నారు. ఇది అటవిక ప్రవర్తన అని విరుచుకుపడ్డారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలని లేదంటే బట్టలిప్పి ఉరికిస్తామని హెచ్చరించారు. పదేళ్లు దోచుకున్న బలుపు ఇంకా తగ్గలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

# కర్ణాటక సీఎంపై కేసు నమోదు చేసిన ఈడీ



హైదరాబాద్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : మైసూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ కి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారంనాడు కేసు నమోదు చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా ప్రశ్నించేందుకు సమన్లు జారీ చేయడం, విచారణలో ఆస్తులను జప్తు చేసే అధికారం ఈడీకి ఉంటుంది. బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశాలతో సెప్టెంబర్ 27న రాష్ట్ర లోకాయుక్త పోలీసులు సిద్ధరామయ్య, మరి కొందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన క్రమంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. లోకాయుక్త పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో సిద్ధరామయ్య, ఆయన భార్య బీఎం పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, దేవరాజ్ అనే వ్యక్తి పేర్లు ఉన్నాయి. దేవరాజ్ నుంచి మల్లికార్జున స్వామి భూమిని కొనుగోలు చేసి పార్వతికి గిఫ్ట్ ఇచ్చినట్టు ఆరోపణ. ముడా కుంభకోణం కేసులో సిద్ధరామయ్యపై దర్యాప్తు చేయాలంటూ బెంగళూరు స్పెషల్ కోర్టు సెప్టెంబర్ 25న ఉత్తర్వులు ఇచ్చింది. ముడా స్థలాల కేటాయింపుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబం లబ్ధి పొందిందని ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేశారంటూ సామాజిక కార్యకర్త టి.జె అబ్రహం గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అతడితోపాటుగా స్నేహమయి కృష్ణ, ప్రతీప్ కుమార్ కూడా సీఎంపై ఫిర్యాదు చేశారు. ఆగస్టు 16న ముఖ్యమంత్రిని విచారించాలని గవర్నర్ తావర్ చంద్ గెహ్లోట్ ఆదేశించారు. గవర్నర్ ఆదేశాలను ప్రత్యేక కోర్టు సమర్థించింది.

# ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. ఈ రోజు ఢిల్లీలో ఆయన బిజీబిజీగా గడపనున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పరామర్శ, ఆ తర్వాత పార్టీ ముఖ్య నేతలతో సమావేశం ఇలా మంగళవారం నాడు ఢిల్లీలో బిజీగా ఉండనున్నారు. జమ్ము కశ్మీర్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మల్లికార్జున ఖర్గే స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఇవాళ ఉదయం ఆయనను ముఖ్యమంత్రి పరామర్శిస్తారు. ఆ తర్వాత కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీ అవుతారు. హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ ప్రక్షాళన అంశాలపై ప్రభుత్వంపై విపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. నిర్వాసితులూ ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా, మూసీ ప్రక్షాళనకు సంబంధించి అన్ని వివరాలను అధిష్ఠానానికి వివరించనున్నారు.

---

# శ్రీధర్ బాబు సంస్కారవంతుడే కానీ, ఓటుకు నోటు దొంగతో కలిసి చెడిపోయాడు



హైదరాబాద్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : మంత్రి శ్రీధర్ బాబు చదువుకున్నవాడని, సంస్కారం ఉన్నవాడని తమకు గౌరవం ఉండేదని, కానీ ఆయనకు సహవాస దోషం అంటుకున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఓటుకు నోటు దొంగలతో కలిసి కూర్చొని శ్రీధర్ బాబు కూడా చెడిపోయారన్నారు. అందుకే సంస్కారవంతుడైన శ్రీధర్ బాబు కూడా ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మూసీ బాధితులు ఏడుస్తుంటే కాంగ్రెస్ నేతలు ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.5 వేల రూపాయల కోసమే వారు మాట్లాడుతున్నారని ఓ మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కానీ కాంగ్రెస్ నేతల్లాగా ప్రజలు ఉండరని గుర్తించాలన్నారు. రూ.50 కోట్లకు పీసీసీ అధ్యక్ష పదవిని అమ్ముకోవడం, రూ.500 కోట్లకు సీఎం పదవిని అమ్ముకోవడం, మంత్రులు ఒక్కొక్కరు పర్సెంటేజీలు పంచుకొని... ఒకరినొకరు కాపాడుకునే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ వాళ్లకే సాధ్యమన్నారు. అయితే, ఈ కాంగ్రెస్ నేతల దిక్కుమాలిన అలవాట్లు ప్రజలకు, తెలంగాణ బిడ్డలకు లేవన్నారు. గూడు చెదిరి పిల్లలు, మహిళలు ఏడుస్తుంటే శ్రీధర్ బాబు మాట్లాడిన తీరు సరికాదన్నారు. ఆత్మగౌరవం మీద కొడితే తెలంగాణ ప్రజలు తిరగబడతారని, ఊళ్లలో తిరగలేని పరిస్థితి వస్తుందని శ్రీధర్ బాబు తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం శ్రీధర్ బాబు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆయన మీద గౌరవం పోతోందన్నారు. మొన్ననేమో పీఏసీ చైర్మన్ పదవి విషయంలో ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య కొట్లాట అని అతితెలివి ప్రదర్శించారని, నిన్ననేమో రూ.5 వేల కోసం బూతులు తిడుతున్నారని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇళ్లను కూలగొడితే సామాన్యులు తిట్టకుండా దేవుడిలా చూసి మొక్కుతారా? అని ప్రశ్నించారు. మూసీ బాధితులు తిడుతున్న తిట్లు ఆశ్చర్యపరిచినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. మూసీ బాధితులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, కాబట్టి కాంగ్రెస్ నేతలు అటువైపు వెళ్లవద్దని హెచ్చరిక చేశారు. కాంగ్రెస్ నేతలు అటువైపు వెళితే ఏం జరిగినా బాధ్యత మాత్రం తమది కాదన్నారు. వేలాది కుటుంబాలను, లక్షలాది ప్రజలను రోడ్డున పడేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బుల్డోజర్ వస్తే తనతో సహా బీఆర్ఎస్ వాళ్లంతా అడ్డుపడతారని హామీ ఇచ్చారు. హైడ్రా విషయమై అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళతామన్నారు. ఇప్పటికే సామాన్యులకు ఊరట కలిగించే విధంగా హైకోర్టు సూచనలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ కోసం సాగరహారం జరిగి 12 ఏళ్లు అవుతోందని, మళ్లీ అలాంటి ఉద్యమం చేయవలసి వస్తుందేమోనని వ్యాఖ్యానించారు. పేదల కడుపు కొట్టకుండా మూసీ సుందరీకరణ పనులు చేపట్టవచ్చున్నారు. ఊళ్లో రేవంత్ రెడ్డి ఇల్లు కుంటపై, సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని, వాటిని కూల్చుతారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అయినా అసలు ఇప్పటి వరకు మూసీ డీపీఆర్ రాలేదని, అలాంటప్పుడు ఇప్పుడే ఖాళీ చేయించడం ఎందుకు? అని ప్రశ్నించారు. కూల్చివేతల కోసం రేవంత్ రెడ్డి రెడ్ లైన్ వేయకముందే వారికి డెడ్ లైన్ పెడతామని హెచ్చరించారు. నిర్వాసితులను ముట్టుకుంటే తప్పకుండా కదం తొక్కుతామన్నారు. ప్రజాకోర్టుకు... సుప్రీంకోర్టుకు వెళతామన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేశాక మూసీ వద్దకు రావాలని సవాల్ చేశారు. హైడ్రా విషయంలో హైకోర్టులో ఈ రోజు రిలీఫ్ వచ్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రాను అడ్డుకుంటే హైదరాబాద్ మునిగిపోతుందని అధికార పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, వీళ్లు లేకపోతే హైదరాబాద్ నగరమే లేనట్లుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో వీళ్లు విధ్వంసం చేయకుంటే చాలు అన్నారు. హైడ్రా కారణంగా నగరంలో రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గిందని వెల్లడించారు. కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. 50 ఏళ్ల క్రితం కట్టిన వాటిని కూడా కూల్చుతామంటే కుదరదని, మీ జాగీరు కాదని హెచ్చరించారు.

---

# చార్మినార్‌లోనూ నాకు వాటా ఉందంటారేమో




హైదరాబాద్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : తనకు ఎఫ్‌టీఎల్ పరిధిలోని కన్వెన్షన్‌లో వాటా ఉందని అబద్దపు ప్రచారం చేస్తున్నారని, అవసరమైతే గోల్కొండ కోట, చార్మినార్‌లోనూ తనకు వాటా ఉందని అంటారేమోనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అబద్దపు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేత, ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌కు లీగల్ నోటీసులు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. తనకు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా వేస్తానని వెల్లడించారు. పరువు నష్టం దావాకు అనిల్ కుమార్ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజాసమస్యలపై పోరాడుతున్న తనపై బురదజల్లే వికృత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని విమర్శించారు. ప్రభుత్వంపై వస్తోన్న వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి గోబెల్స్ ప్రచారాలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. హిమాయత్ సాగర్‌లో ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆనంద కన్వెన్షన్‌లో హరీశ్ రావుకు వాటాలు ఉన్నాయంటూ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆరోపణలు చేశారు. హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ఇటీవల మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ క్రమంలో వారు రాజకీయ డ్రామాలు చేస్తున్నారని, ఆనంద కన్వెన్షన్‌లో హరీశ్ రావుకు వాటాలు ఉన్నాయని అనిల్ కుమార్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు స్పందించారు.

---

# అక్టోబరు నెలలో వివిధ ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవులు ఇవే




హైదరాబాద్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : అక్టోబరు నెలలో దసరా, దీపావళి వంటి రెండు పెద్ద పండుగలు ఉన్నాయి. అదే సమయంలో, పలు రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక పండుగలు కూడా అక్టోబరు నెలలో ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, దేశవ్యాప్తంగా బ్యాంకులకు భారీగా సెలవులు రానున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోనూ బ్యాంకులకు సెలవులు ప్రకటించారు.

# సింగూరు కు వదలని వరద

## దిగువకు నీరు విడుదల





పుల్కల్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : ఉమ్మడి మెదక్ జిల్లాలో నే అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టులోకి గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి ఎగువ భాగమైన కర్ణాటక మహారాష్ట్ర నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది ఇట్టి ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం29.917. టీఎంసీలు కాగా ఇప్పుడు ప్రాజెక్టులో.29.887 టీఎంసీల నీరు నిల్వ ఉంది ఎగువ భాగం నుండి ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్ ఫ్లో.9.865 క్యూసెక్కుల నీరు రావడంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు 11వ నెంబర్ గేటును. సోమవారం మధ్యాహ్నం సుమారు రెండు మీటర్ల. మేరకు పైకి లేపి.13.557 .క్యూసెక్కుల నీటిని దిగువకు వదలడం జరుగుతుందని ప్రాజెక్టు ఏఈ మహిపాల్ రెడ్డి తెలిపారు అలాగే ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రా%శీ% అయినా ( జెన్కో పవర్ హౌస్) ద్వారా సుమారు.2.817 క్యూసెక్కుల నీటిని వదలడంతో అట్టి నీటితో .విద్యుత్ ఉత్పత్తి. అవుతుందన్నారు కావున దిగువనున్న మంజీరా పరివాహక ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా మత్స్యకారులు. పశుకాపరులు .గొర్ర కాపరులు పలు గ్రామాల ప్రజ లను మంజీరా నది వైపు వెళ్లకుండా ప్రతి గ్రామంలో ఆయా గ్రామాల కార్యదర్శిలు దండోరా వేయించాలన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ప్రాజెక్టులోకి ఇంకా వరద పెరిగే అవకాశం ఉందని. ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

---

# మృతుల కుటుంబాలను పరిమర్శించిన రాష్ట్ర మాజీ అటవీ శాఖ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



జగదేవపూర్ రూరల్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు రాజు గౌడ్ వాళ్ల నాన్న బిక్షపతి గౌడ్ కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.అలాగే వట్టిపల్లి గ్రామానికి చెందిన తలారి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలియడంతో వెంటనే రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి.మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కో అప్షన్ ఏక్బల్, బి అర్ ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ కవిత, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రం, కనకయ్య, బుద్ధనాగరాజు,యశ్వంత్ రెడ్డి,బాల కిషన్,మోహన్ రెడ్డి,విజయ్ కుమార్,రాములు,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించండి

- ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఆర్ సి పురం లో నూతన పాఠశాల భవనం ప్రారంభోత్సవం
- 40 లక్షల రూపాయల సొంత నిధులు అందజేసిన
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రోత్సహించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో మన ఊరు మనబడి పథకం ద్వారా ఒక కోటి 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవనాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. పాఠశాల నిర్మాణానికి జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సిఎస్ఆర్ ద్వారా 40 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. కార్పోరేట్ పాఠశాలలకు డీటుగా నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల తీర్చిదిద్దామని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ భవనాల్లో విద్య రంగాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, అదే స్థాయిలో ఫలితాలు రావాలని కోరారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో బాలికలకు స్వీయ రక్షణ పై శిక్షణ అందించాలని కోరారు. దేశ భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడల మధ్య నిర్మితమవుతుందన్న స్వామి వివేకానంద సూక్తికి అనుగుణంగా ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన గురతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, మండల విద్యాధికారి రాథోడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పరమేష్ యాదవ్, ఐలేష్, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఈఓ కు బిజెపి నాయకుల సన్మానం




రామచంద్రాపురం,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ మరియు ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన పీపీ రాథోడ్ ను సోమవారం శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ మరియు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.విద్యా వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు క్రీడలు, ఇతర నైపుణ్యాల పట్ల రాణించేందుకు నూతన ఎంఈఓ కృషి చేయాలని ఈ సందర్భంగా బలరాం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

# బిఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు పల్లె వంశీ కృష్ణ గౌడ్ ను పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిది,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : ఇటీవల దుబ్బాకలో ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన ప్రభుత్వ అధికారిక కార్యక్రమం "కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ" లో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు "కొండా సురేఖ"సమక్షంలో జరిగిన ప్రోటోకాల్ వివాదంలో పోలీసుల అత్యుత్సాహం వల్ల ఇబ్బంది పడ్డ బిఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు పల్లె.వంశీ కృష్ణ గౌడ్ ను వారి నివాసంలో రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు తమ కార్యకర్తలపై అత్యుత్సాహం ప్రదర్శిస్తే ఊరుకునేది లేదని తెలిపారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని పోలీసుఅధికారులు ప్రజాస్వామ్యయుతంగా తమ విధులు నిర్వహించాలని, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయకూడదని తెలిపారు.అనవసరమైన కారణాలతో తమ కార్యకర్తలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపారు.పోలీసులు మరియు ప్రభుత్వం చేస్తున్న దమనకాండ కు బిఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజలు అధైర్య పడకూడదని తెలిపారు.హైకోర్టులో న్యాయపోరాటం చేసి ఆర్డర్ తెచ్చుకొని పేదలకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంచే కార్యక్రమం మేము చేస్తుంటే , ప్రజలకు సంక్షేమ పథకాలు అందకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఉన్నది, రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను ఆగం చేస్తున్న పరిస్థితిలు ఒకవైపు ఉంటే, హైడ్రా పేరుతో అల్లకల్లోలం చేస్తూ ప్రజల మీద యుద్ధం చేస్తున్నది కాంగ్రెస్ సర్కార్,ఈ పరిస్థితులన్నిటిలో ప్రజలకు మరియు బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు ఎప్పుడు ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని తెలిపారు, పోలీసులకు ,కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలకు వెనుకడుగు వేసేది లేదని తెలిపారు.పోలీసు అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి తొగుట మండల నాయకులు దూలం భైరాగౌడ్, చెప్యాల. చిరంజీవి ,రమేష్ గౌడ్, చేర్యాల.రాజు ముదిరాజులు పాల్గొన్నారు.

---

# డిజిటల్ తరగతుల కొరకు పాఠశాలలో జియో ఫైబర్ నెట్ వేయించిన మాజీ సర్పంచ్ పుర్ర హన్మంత్



రాయికోడ్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని హస్నాబాద్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతుల కొరకు టీవి బోర్డ్ లు, కంప్యూటర్ ల్యాబ్ ఉండి కూడా ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోవడంతో వాటిని ఉపయోగించడం లేదని గ్రహించిన తాజా మాజీ సర్పంచ్ పుర్ర హన్మంత్ పాఠశాలలో జియో ఫైబర్ నెట్ వేయించి వాటిని పూర్తి వినియోగంలోకి తేవడం జరిగింది. ఈ సందర్బంగా హన్మంత్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యార్థుల అభ్యసనం జరిగినపుడు మాత్రమే వారి భవిష్యత్తు బంగారు బాటలా అవుతుందని అన్నారు. మా గ్రామ పాఠశాల అభివృద్ధికి నేను నిరంతరం కృషి చేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ ఉపాధ్యాయులు పవన్ కుమార్, తారాసింగ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

# పాలకులారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోండి

## కానుకుంట రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించి ప్రమాదాలను నివారించండి



గుమ్మడిదల,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : పాలకులారా ప్రజలు పడుతున్నా ఇబ్బందులను పట్టించుకోవాలంటూ కానుకుంట రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించి ప్రమాదాలను నివారించలనికి వాహనదారులు పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పలుమార్లు ఎన్ని పత్రికల్లో వచ్చినప్పటికీ ప్రజా ప్రతినిధుల నుండి కానీ అధికారుల గాని స్పందించకపోవడంతో ప్రజలు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చిన్నపాటి వర్షానికి గుమ్మడిదల నుండి కానుకుంట వరకు ఎందరో వాహనదారులు ఎన్నో ప్రమాదాలకు గురై ఆస్పత్రిలో పాలవుతున్నామని అయినప్పటికీ ప్రభుత్వము కానీ నియోజకవర్గ పాలకులు గాని పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు వెంటనే సమస్యను అర్థం చేసుకొని ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి ప్రత్యేక కృషితో సమస్యను పరిష్కరించాలని కోరారు.

# బిఆర్ఎస్ కు మహిళలని గౌరవించే సంస్కృతి లేదు

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్



సిద్ధిపేట జిల్లా ప్రతినిది,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మహిళలని గౌరవించే సంస్కృతి లేదని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మండిపడ్డారు. సిద్ధిపేట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో మహిళలను అనిచి వేశారని అన్నారు. రాష్ట్రంలో మహిళలు యువతులపై అత్యాచారాలు జరిగినా పట్టించుకున్నా పాపాన పోలేదని అన్నారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ పై బిఆర్ఎస్ నాయకులు దానిని తప్పుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో మహిళల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారని మండి పడ్డారు. బిఆర్ఎస్ సోషల్ మీడియాపై కేసు నమోదు చేసి మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన వారిపై నాన్ బై లేబుల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. మహిళ అని చూడకుండా సోషల్ మీడియాలో మంత్రి కొండ సురేఖ పై అవమానించిన వారికి వారి తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం ఇదేనా అని అన్నారు. తెలంగాణలో మహిళలను గౌరవించే సంస్కృతి ఉందని దానిని బిఆర్ఎస్ నాయకులు మరిచిపోయి పశువుల్లాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీకి ఓపిక సహనం నశించిపోయాయని రాజకీయ లబ్ధికోసం మరింత నిజానికి దిగజారుతార అని మండిపడ్డారు. మహిళలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో చేసిన ప్రచారంపై బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు సమర్ధిస్తారా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన కాంగ్రెస్ గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాషాథ్. పయ్యావుల నర్సింగ్ యాదవ్ నాజ్జు తదితరులు పాల్గొన్నారు.

---

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయి

## ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : క్రీడలు శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించినటువంటి రెజ్లింగ్ ఛాంపియన్ పోటీలను జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ ఉపసర్పంచ్ జింకల వెంకటేశం, పిఈటి లు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

---

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు దస్తగిరి భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి, అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్త కుటుంబాన్ని పార్టీ ఎల్లవేళలా ఆదుకుంటుందని తెలిపారు, వారితోపాటు తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉప అధ్యక్షులు మల్గొండ, తాజా మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ సర్పంచ్ హనుమంతు,నాయకులు లక్ష్మారెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, సాయిలు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

---

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నారాయణఖేడ్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు, అనంతరం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగని అని అన్నారు, రంగురంగుల పువ్వులతో విద్యార్థులు బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో విద్యార్థులు అల్లరించారు. ఈ బతుకమ్మ పండుగ కులాలకు అతీతంగా, జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం రాములు పి హేవప్ప, హరి అరుణ్ కుమార్ శ్రీశైలం జ్యోతి కృష్ణప్రియ అనిల్ మిథున్ నవనాథ్ తో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



---

# ప్రశ్నించినందుకు కన్న సాయి అనే యువకుడు పై దాడి

- గాయలపలైన కన్నా సాయిని పరామర్శించి మాట్లాడిన జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య
- బాబు జాగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ వేణు గోపాల్



సదాశివపేట్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలోని ఆరూర్ కోనాపూర్ గ్రామానికి చెందిన కన్నసాయి అనే యువకుడు గత కొన్ని సంవత్సరలుగా సామాజిక ఉద్యమాలకు ఆకర్శితులై సామాజిక ఉద్యమాల్లో పాలుపంచుకుంటూ తన సొంత గ్రామం కోనాపూర్ ను కాపాడుకోవాలని కాలుష్యం కొరల్లో చిక్కుకున్నాదని తెలుసుకొని అక్కడున్న కొన్ని కాలుష్యం వెదజలుతున్న పరిశ్రమలపై పోరాడుతు మొన్నటికి మొన్న చలో పి సి బి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు పాదయాత్ర కూడా చేశాడు దానికి కొన్ని సంఘలు మద్దత్తును కూడా తెలిపాయి. ఇదిలా ఉంటే అతి చిన్న వయస్సు లో ఇంత పోరాటం చేస్తున్న కన్నాసాయి ని అభినందిల్సింది పోయి తెలుగు మాట్లాడలేని ఒరిస్సా లేబర్ తో దాడులు చేయిస్తున్నారు. 13.10.2024 నాడు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించుకున్నాడు అయితే దీన్ని జిర్నిచ్చుకోలేని కొందరు. బడా బాబులు అలాగే రాజకీయ నాయకులకు దీన్ని ఎలా ఆపలో తెలియక బహుతిక దాడులకు సైతం పాల్పడుతున్నారు కాబట్టి మేమున్నాం తమ్ముడికి అన్ని ప్రజాసంఘాలను కుడగట్టుకొని మద్దత్తును ఇస్తాం మీకు చేతనైతే కోనాపూర్ గ్రామాన్ని కాపాడండి లేదంటే ఎలా కాపాడలో మేము చూపిస్తాం చుడండి అంతే గాని ఇలాంటి చర్యలు మానుకోవాలని హితావు పలికారు.

---

# కలెక్టర్ సందర్శించిన కంపు సమస్య తీరలేదు

- ఫసల్వాది శివారు డంప్ యార్డు నుండి పరిస ప్రాంతాల్లో భరించలేని వాసనతో ప్రజలు సతమతం
- డంప్ యార్డు ను వెంటనే ఇక్కడి నుండి ఎత్తివేయాలి
- కులబ్ గూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు పి.కృష్ణ



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి మున్సిపల్ చెత్తను ఫసల్ వాదీ గ్రామ పరిధిలో పారనిస్తున్నారని ఇటీవల కురిసిన వర్షాలకు అక్కడి వ్యార్థలన్ని కుళ్లి తీవ్రమైన దుర్గంధం వెలవడంతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులూ పడుతున్నారని కులబ్ గూర్ గ్రామ మాజీ వార్డు మెంబర్ పి.కృష్ణ తెలిపారు. ఇక్కడి సమస్యను స్వయంగా జిల్లా కలెక్టర్ గారు సందర్శించిన ఇక్కడి నుండి వెలువడుతున్న కంపుకు పరిష్కారం లేదని ఆవేదన్ వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా నిర్లక్ష్యంగా పారబోస్తున్న మున్సిపల్ సిబ్బంది తమ తీరును మార్చుకోవడం లేదని, సంగారెడ్డి మున్సిపాలిటీకి ఏళ్ల తరబడి సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కారం చేసుకోలేక పట్టణ శివారు గ్రామాల ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.వర్షాకాలం సిజనల్ వ్యాధులు ప్రబలించే అవకాశం ఉన్న నేపథ్యంలో చెత్త పారబోతను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. డంప్ యార్డు నుండి దట్టమైన దుర్గంత భరితమైన వాసనతో గర్భిణీ స్త్రీలు, వృద్దులు, చిన్న పిల్లలు, శ్వాస సంబంధిత సమస్యతో ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు సంగారెడ్డి పట్టణాన్ని మాత్రమే పరిశు భ్రంగా ఉంచాలన్న ఉద్దేశంతో పరిసర గ్రామాల ప్రాంతాల ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. కుక్కల బెడద కూడా తీవ్రమైందన్నారు. తక్షణమే మున్సిపల్ చెత్త పారబోత ఆపాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి నుంచి డంప్ యార్డు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

---

# నడి రోడ్డు మీద పెద్ద గొయ్యి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : హైదరాబాద్ ఐ.ఐ.టి సమీపంలోని కంది గ్రామ చౌరస్తా సమీపంలో కంది మండల రెవెన్యూ అధికారి మరియు కంది గ్రామపంచాయతీ కార్యాలయ ఎదురుగ ఉన్న రహదారిలో పెద్ద గొయ్యి వలన వాహనదారులు చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వీధి లైట్లు లేకపోవడం వలన మరియు కొన్ని సమయాల్లో ఆ పెద్ద గొయ్యి వలన వాహనదారులు ప్రమాద బారిన పడుతున్నారని కంది గ్రామ ప్రజలు మీడియాతో తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి మీద పడిన పెద్ద గొయ్యికి మరమ్మత్తులు చేపించాలని కంది గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను కోరుచున్నారు.

---

# బొల్లారం మున్సిపాలిటీలో జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం





ఐ డి ఏ బొల్లారం,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : పటాన్‌చెరు నియోజకవర్గం మున్సిపల్ పరిధిలో మొహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో “ది లెజెండ్ ఫిట్నెస్ యునిసెక్స్ జిమ్ “ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ గౌఅంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు వారిని శాలువా,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు మొహమ్మద్ జిలాని ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్యరెడ్డి , ప్రముఖ బాడీ బిల్డర్ ఇమ్రాన్ ఖాన్ మరియు యువకులు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులు 60... జిల్లా కలెక్టర్





సంగారెడ్డి బ్యూరో ,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల తో పాటు పెండింగ్ ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి అనంతరం జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తులను స్వీకరిచడం తో పాటు, పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కారం చూపి,ఆన్లైన్లో అప్డేట్ చేయాలని అన్నారు. అలాగే ప్రత్యేక అధికారులు ప్రతి నెలా సమర్పించే ముందస్తు టూర్ డైరీలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఈ టూర్ డైరీ ప్రకారం ప్రతిరోజు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో శానిటేషన్ సమస్యల పరిష్కారానికి, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీరాజ్ శాఖ ఏఈలు, జిపి సెక్రెటరీలు సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యం గా కె జిబివి పాఠశాలలు, గురుకులాలు , సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని, త్రాగునీటి సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాల్లో త్రాగునీటి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల విషయానికి వస్తే, రెవెన్యూ శాఖ 30, దరఖాస్తులు, సర్వే ల్యాండ్ రికార్డు 5, పౌరసరఫరాల శాఖ 2, పంచాయతీరాజ్ పి టి విభాగం 7, పురపాలక శాఖ 5, జిల్లా సంక్షేమ శాఖ 4, విద్యాశాఖ 1, వ్యవసాయ శాఖ నుంచి 3, వైద్య ఆరోగ్య శాఖ 1, ఎక్సైజ్ శాఖ 2 , ధరఖాస్తులు అందాయని తెలిపారు తెలిపారు. అన్ని దరఖాస్తులను సత్వరమే పరిశీలించి, సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్జి, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు






సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం సోమవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియూ కళాశాల, గిర్మాపూర్, కొండాపూర్ మండలం, సంగారెడ్డి జిల్లా , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ గ, ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల బాలికల పాఠశాలలో బసచేసిన జిల్లా కలెక్టర్





పఠాన్ చేరు,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : పఠాన్ చేరు మండలం చిట్కాల్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రాత్రి బస చేశారు. కలెక్టర్ రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల స్టడీ అవర్స్ కొనసాగుతుండడాన్ని గమనించి, వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ వంటి అంశాలను పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల గదులను సందర్శించి, వారు చేస్తున్న అధ్యయనం, అందుకు అందుతున్న వసతులు వంటి వివరాలను సమీక్షించారు. పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులను పరిశీలించి, వారు సరైన విధంగా చదువుతున్నారా అనే విషయంపై దృష్టి పెట్టారు. తర్వాత కలెక్టర్ అన్ని తరగతి గదులను, డార్మెటరీలు, కిచెన్, డైనింగ్ హాల్ వంటి ప్రదేశాలను సందర్శించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న వసతులు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు సరైన విధంగా ఉన్నాయా అన్నది పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న సరుకుల నాణ్యతపై కూడా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారికి ఉన్న సమస్యలు, అభ్యర్థనలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యా విధానాలు ఎంతవరకు సరైన రీతిలో అమలవుతున్నాయో తెలుసుకోవడానికి కలెక్టర్ ఈ రాత్రి బస కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రంతా పాఠశాలలోనే ఉండి, విద్యార్థులతో కలిసి గడిపారు. ఈ సందర్శన ద్వారా విద్యా, వసతి, భోజన వంటి సదుపాయాలు బాగున్నాయా అని సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ అధికారి దేవుజా, తాసిల్దార్ రంగారావు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయ హస్తం వెంటనే అమలు చేయాలి-కెవిపిఎస్ డిమాండ్

## - అక్టోబర్ 2న కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవంను జయప్రదం చేయాలి




సంగారెడ్డి బ్యూరో ,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి. అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దళిత కుటుంబాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు ప్రతి దళిత కుటుంబానికి ఇస్తామని చేవెళ్లే డిక్లరేషన్తో చెప్పిందని ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్న ఇంకా ఎటువంటి చర్య తీసుకోకపోవడం సరైనది కాదని వెంటనే అంబేద్కర్ అభయస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం ఏర్పడిందని సంఘం ఏర్పడి 26 సంవత్సరాలు లోకి అడుగుపెడుతున్నామని సంఘం ఏర్పడినాటి నుండి అనేక పోరాటాలు నిర్వహించిందని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిందని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం పోరాడుతుందని అక్టోబర్ 2న కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ లు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు జయకుమార్ చంద్రశేఖర్ మహేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్య అధికారి




సదాశివపేట,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు ఇస్రీతాబాద్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్ లో 3వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన న్యాస్-2024,మాక్ టెస్ట్-2 ను పరిశీలించి, మిగితా తరగతిలలో ఎఫ్.ఎల్.ఎన్ మరియు వివిధ పాఠ్యాంశాలపై జరుగుచున్న ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను పరిశీలించి విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేవిధంగా చార్ట్ లను వాడగలరని తెలపడం జరిగింది,ఇదే సమ్మేళనం లో గల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి అన్ని విషయాలను బాగా చదవాలని సూచించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఇస్రీతాబాద్ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం విద్యార్థులకు ఇంగ్లిష్ పాఠ్యాంశాలను అభినయం చేస్తూ చెప్పి విధానం బాగుంది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్,జయంతి, యూసూఫ్,సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో అందరు భాగస్వాములు అవ్వాలి

- పేదలకు అందుబాటులో వైద్యం
- అమేధ హాస్పిటల్స్ డైరెక్టర్ రాజేంద్ర
- బడుగు జీవులకు ఖరీదైన వైద్యం
- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య
- సామాజిక సేవలు విస్తరిస్తాం
- మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) కన్వీనర్,కో కన్వీనర్ అర్జున్,అబ్దుల్ బాసిత్
- అమేధ హాస్పిటల్స్ సౌజన్యంతో,మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



పటాన్ చెరు,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు ఏదో ఒకరకంగా సామాజిక సేవలో భాగస్వాములు అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి ఉంటుందని పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్ లో అమేధ హాస్పిటల్స్ సౌజన్యంతో మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా అమేధ హాస్పిటల్స్ యజమాన్యం వందమందికి పైగా పలు రకాల వైద్య సేవల తోపాటు ఉచిత మందులు, టెస్టులు నిర్వహించారు. అవసరమైన వారికి హాస్పిటల్ కి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతు పట్టణ ప్రాంతాలలో కొంతమేర వైద్యం అందుబాటులో ఉన్నప్పటికీ రూరల్ ఏరియాలో అవగాహన లేమితో ప్రజలు ప్రీ దయాబెటిక్, దయాబెటిక్ వంటి రోగాల బారిన పడుతు లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయటంతో పాటు వారిలో అవగాహన తో పాటు చైతన్య పరచలాని సూచించారు. అమేధ హాస్పిటల్స్ డైరెక్టర్ రాజేంద్ర మాట్లాడుతు పటాన్ చెరు పట్టణంలో హాస్పిటల్ పెట్టిన రోజు నుంచి కార్మికులు,పేద, మధ్యతరగతి వాళ్లకు కమర్షియల్ ఆలోచన తో కాకుండా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఇక ముందు కూడా సామాజిక సేవ కార్యక్రమంలో మేము భాగస్వాములు అవుతామని గ్రామాలలో అందరి సహాయ సహకారాలతో ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎంవికే ఫౌండర్ రాజయ్య మాట్లాడుతు ప్రైవేటు హాస్పిటల్ వైద్యం అంటేనే ఖరీదైనదిగా భావిస్తున్న ఈ రోజుల్లో అన్ని సదుపాయాలతో 24 గంటలు వైద్య సేవలు అందిస్తూ అట్టడుగు బడుగు జీవులలో వెలుగు నింపుతున్న అమేధ హాస్పిటల్స్ యజమాన్యాన్ని అభినందించారు.మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) కన్వీనర్,కో కన్వీనర్ అర్జున్,అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మా సంస్థ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధనంజయ్,రాజశేఖర్, చిరంజీవి, సిఐటియు నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి నాగేశ్వరరావు, అర్జున్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# గురువన్న పేట లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారానికి ఒడిగట్టిన దుండగున్నీ కఠినంగా శిక్షించాలి




చేర్యాల,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో అభం శుభం తెలియని ఏడవ తరగతి చదువుతున్న బాలికపై ఇటీవల ఒక దుండగుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడని చాలాసార్లు ఆ అమ్మాయిపై అత్యాచారం చేశాడని ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని, అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డ దుర్మార్గుడు ఎంతటి వాడైనా రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా కఠిన శిక్ష పడేలా పోలీస్ వారు ప్రభుత్వము చొరవ చూపాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో మహిళ డాక్టర్ పై అత్యంత పాషవికంగా అత్యాచారం ఘటనకు ఒడిగట్టిన సంఘటనను మరువకముందే తెలంగాణలో సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని గురువన్న పేట గ్రామంలో అభం శుభం తెలియని అమ్మాయిపై అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన వెలుగులోకి రావడం ప్రభుత్వము మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు.పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఇలాంటి ఘటనలు అనేకమార్లు అనేకచోట్ల జరుగుతున్న కఠినమైన చట్టాలు చేసిన దేశంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని,కళాశాలల వద్ద పాఠశాలల వద్ద ఆకతాయి మూకలు ఆడపిల్లలను వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.ఆడపిల్లలను బ్రతికించాల్సిన బ్రతకనివ్వాల్సిన అవసరం సమాజంపై ప్రభుత్వాలకు ఉందని, భేటీ పడావో బేటి బచావో అన్న నినాదం ప్రకటనలకే తప్ప ఆడపిల్లకు రక్షణ లేదని,ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు చేసిన వారికి విధించే శిక్షల గురించి గ్రామస్థాయి నుండి స్పష్టంగా ప్రచారాల ద్వారా తెలియజేస్తూ ఇలాంటి నేరాలను నివారించడంలో ప్రజల సాయంతో ముందుకు వెళ్లాలని కోరారు.ఆ అమ్మాయికి న్యాయం జరిగేంత వరకు విద్యార్థి సంఘాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు.ఈ సమావేశంలో స్పందన,శృతి, తదితరులు పాల్గొన్నారు.

---

# ఉద్యోగం రావడం ఎంతో ఆనందంగా ఉంది



నారాయణఖేడ్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధిలోని జగన్నాథ్పూర్ గ్రామానికి చెందిన బిరధర్ కాశీనాథ్ డీఎస్సీ 2024 ఫలితాలలో తెలుగు భాష పండితునుగా జిల్లా మొదటి ర్యాంకు రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఇంట్లో కూర్చొని కఠోరమైన శ్రమ చేశానని, చిన్నతనంలోనే మా నాన్న మరణించడం కుటుంబం భారం తన పైన ఉన్నప్పటికీ, ఎంతో కష్టపడి చదివానని నా కష్టానికి ఫలితం దక్కిందని ఆ భగవంతుని కృపతో నాకు ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జగనత్పూర్ గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లి పాలతో చిన్నారుల ఆరోగ్యం

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి**




జహీరాబాద్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని మండలాల సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లకు సోమవారం నాడు పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ అవగాహన సదస్సులో భాగంగా అంగన్వాడి సెంటర్లలో పరిశుభ్రత నాణ్యత ప్రీ స్కూల్ కార్యక్రమాలు ఆరోగ్యలక్ష్మి భోజనం అన్ని విషయాల పైన అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించడం జరిగింది. అన్ని విధాల పోషకారాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు గర్భిణీలు, బాలింతలు, పిల్లలు సరైన పోషకాహారం తీసుకునే ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని తెలిపారు.

---

# తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేయించిన సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి




జహీరాబాద్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ మండలంలోని అల్గోల్ వెళ్ళే రహదారి గుంతలు పడడంతో గ్రామస్తులు గతవారం రోజుల క్రితం ధర్నా చెయ్యడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అక్కడికి చేరుకుని వెంటనే మరమ్మత్తులు చెయిస్తానని చెప్పడంతో గ్రామస్తులు ధర్నా విరమించారు, చెప్పిన మాట ప్రకారం మాట నిలబెట్టుకుని మరమ్మత్తుల పనులను శనివారం నాడు పరిశీలించారు. తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడం పట్ల గ్రామస్తులు, ప్రయాణికులు హర్ష వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, జహీరాబాద్ మండల అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ యంపిపిలు, మాజీ యంపిటిసిలు తాజా మాజీ సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూత్ కాంగ్రెస్, ఎన్.యస్.యూఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించిన జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు



కోహిర్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : కోహిర్ మండల రాజినెల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకొన్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే గారితో పాటుగా మాజి మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి,మాజి సొసైటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి ,మాజి మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, మాజి సర్పంచ్ ఆనంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు పద్మారావు , నాయకులు నర్సింలు , సెయిలూ, లక్ష్మణ్,గాలప్ప,బి అర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# ట్రైడెంట్ పరిశ్రమలో మోగిన ప్రారంభ సైరన్ ఆనందంలో కార్మికులు




కోహిర్,అక్టోబర్ 1 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధిలోని కొత్తూర్ గ్రామంలో గల ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ సర్వీసింగ్ పనులను సోమవారం నాడు మధ్యాహ్నం పరిశ్రమ డైరెక్టర్ ఖిజర్ యఫై టెంకాయ కొట్టి పరిశ్రమను 2024-25 సీజన్ క్రషింగ్ కోసం సర్వీసింగ్ పనులు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. సర్వమత ప్రార్థనలు చేశారు. దీపావళి పర్వదినం అనంతరం ట్రైడెంట్ లో చేరుకు గానుగాడిస్తామని, కార్మికులు, రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తమని అన్నారు. సర్వమతల ప్రార్థనల అనంతరం రాబోయే సీజన్ నిమిత్తం ఏ విదంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కార్మికుల అభిప్రాయలను తెలుసుకొని వారికి కీలక సూచనలు ఇవ్వడం జరిగింది. పరిశ్రమ కార్మికులు ట్రైడెంట్ పరిశ్రమ డైరెక్టర్ ఖిజర్ యఫై, ఎన్సిఎల్టీ ప్రతినిధి మంజిత్ కు పూలమాల శాలువకప్పి ఘనంగా సన్మానించినారు. కార్యక్రమంలో మంజిత్ ఎన్సిఎల్టీ ప్రతినిధి, కార్మిక నాయకులు ఉగ్గేల్లి రాములు, జగదీశ్వర్, రాములు, ఆదర్శ్, తహేర్ అలీ, గొల్ల శంకర్ దిడిగి, గొల్ల రాములు, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ మహేబూబ్, పబ్బతి సంతోష్ కుమార్ గుప్త చైర్మన్ ఆకృతి ఫౌండేషన్, అబ్దుల్లా సిద్దిఖీ ఆకృతి ఫౌండేషన్ మేంబర్, శేకపూర్ వాస్తవ్యులు మాక్సుద్ ఖాన్, గౌస్ ఖాన్, ఖలేద్ ముసవలె, అసద్ బిన్ సయీద్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793822 Mail id:methukuseemanews@gmail.com